క్లుప్తంగా

నేడు డాక్టర్స్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పరిధి డాక్టర్స్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు తెలిపారు. కమ్యూనిటీహాల్‌లో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని సమీప కాలనీప్రజలు, వృద్ధులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగిని రామమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, ఈసీ సభ్యులు దయాకర్, ప్రాణహిత హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జి.రాజేశ్వర, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ అజిత్ పాల్గొన్నారు.

విద్యార్థిని పరామర్శించిన మంత్రి సబిత



శ్రీనాథ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సబితారెడ్డి

కందుకూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని లేమూరుకు చెందిన విద్యార్థి పాల్వాయి శ్రీనాథ్‌ను శనివారం విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పరామర్శించారు. అతని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట సర్పంచ్ పరంజ్యోతి, ఎంపీటీసీ యాదయ్య, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, నాయకులు మేఘనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పహాడీషరీఫ్ పోలీసుల కొత్త ఫోన్ నంబర్లు

పహాడీషరీఫ్: మేనెల 1వ తేదీ నుంచి పోలీస్ అధికారుల ఫోన్ నంబర్లు మారుతున్నాయని పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేషన్ పరిధిలోని ప్రజలు ఇన్‌స్పెక్టర్ నంబర్‌తో పాటు సెక్టార్ల ఎస్సైల నంబర్లను గుర్తుంచుకోవాలన్నారు. ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ (87126 62367), ఎస్సైలు కె.మధుసూదన్ (87126 62397), ఆర్.రమేష్(87126 62398), సి.వెంకటయ్య(87126 62399), మహ్మద్ నయీముద్దీన్(87126 62400), డి.అజయ్ కుమార్ (87126 62401), ఎస్.భాస్కర్(87126 62402), డి.శ్రీను(87126 62403).

కందుకూరు పీహెచ్‌సీ తనిఖీ

కందుకూరు: కందుకూరు పీహెచ్‌సీని శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీత తనిఖీ చేశారు. మందులు సరిపడా ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం అక్కడ కొనసాగుతున్న ఆశ వర్కర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సీహెచ్‌ఓరవీందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేడే వేడుకలను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాజు

మహేశ్వరం: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను కార్మికులు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మేడే గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న ఎన్నో చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. మేడే ఉత్సవాలలో కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దేవేందర్‌గౌడ్, నాయకులు సాయి, నర్సింహ, సూర్య, సుందరయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

ఘనంగా వేద పాఠశాల వార్షికోత్సవం

కందుకూరు: మండల పరిధిలోని చిప్పలపల్లి సమీపంలోని విద్యారణ్యమ్ వేద పాఠశాల ఐదో వార్షికోత్సవాన్ని శనివారం నిర్వాహకుడు శశిభూషణ్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను, కళలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వక్తలు రచయిత ఖండవల్లి సత్యదేవ్‌ప్రసాద్, సంస్కృత అకాడమీ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.నీలకంఠం ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ఐక్యతా ఫౌండేషన్

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నల్లబోలు శ్రీధర్‌రెడ్డి సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఐక్యతా ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయాభివృద్ధికి తమవంతు సహాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, శివ, విజయ్, మల్లేశ్, భరత్, భక్తులు పాల్గొన్నారు.



పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చదనం



పహాడీషరీఫ్ బైపాస్ రోడ్డులో..

హరిత తోరణం

- సత్ఫలితాలిస్తోన్న హరితహారం
- పహాడీషరీఫ్ పీఎస్, బైపాస్, ఆర్‌సీఐ రోడ్డుపై పచ్చని చెట్లతో కొత్తందాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

పహాడీషరీఫ్: పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఆవరణ పచ్చదనంతో కళకళలాడుతోంది. ఒకవైపు భానుడి భగభగలతో రోడ్డెక్కాలంటేనే జనం అల్లాడిపోతుండగా.. ఈ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మాత్రం ఠాణా ఆవరణలో ఉన్న భారీ చెట్లు, వృక్షాలు చల్లని నీడను ఇస్తూ సేద తీరుస్తున్నాయి. పీఎస్ ఆవరణలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు మొక్కలను నాటుతూ సంరక్షిస్తుండటంతో మండుటెండల్లో కూడా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. స్టేషన్‌కు వచ్చే ప్రజలు గంటల తరబడి ఎదురుచూపుల్లో గడపాల్సి వచ్చినా అసౌకర్యానికి గురికాకుండా పచ్చటి లాన్‌తో కూడిన చెట్ల నీడన వాలిపోతున్నారు. దీంతో పాటు జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయం కూడా ఇదే కోవకు వస్తుంది. ఈ కార్యాలయ ఆవరణలో ఉన్న వందల ఏళ్ల వయసు కలిగిన భారీ వృక్షాలతో పచ్చదనాన్ని సంతరించుకుని ఉంటుంది.

సత్ఫలితాలిస్తున్న హరితహారం..

రాష్ట్రంలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా 2015లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. ప్రతి ఏడాది లక్ష్యాన్ని పెంచుకుంటూ హరిత తెలంగాణ వైపు ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే పహాడీషరీఫ్ బైపాస్ రోడ్డు, ఆర్‌సీఐ రోడ్డులో రోడ్లకిరువైపులా నాటిన కానుగు, ఔషధ మొక్కలు ప్రస్తుతం పెద్దవవ్వడంతో రహదారులపై పచ్చందాలు నెలకొన్నాయి. ఎప్పటికప్పుడు మొక్కల కలుపు, పాదులు తీసి.. వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీరు పోస్తున్నారు. ఎక్కడైనా మొక్క ఎండపోయినట్లయితే దాని స్థానంలో వెంటనే కొత్త మొక్కను నాటేలా చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం హరిత శుక్రవారంగా పాటిస్తున్నారు.

మియావాకి పద్ధతి సైతం...

ఖాళీ స్థలాలు పెద్దఎత్తున కలిగి ఉండే గ్రామీణ ప్రాంతాల్లో హరితహారం మొక్కలు నాటేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. కానీ పట్టణ ప్రాంతాల్లో ఖాళీ స్థలం తక్కువగా ఉంటున్న నేపథ్యంలో మియావాకి విధానాన్ని కూడా అమలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. తక్కువ స్థలంలోనే ఎక్కువ మొక్కలను అడవుల్లా పెంచే జపాన్ పద్ధతి (మియావాకి)లోనే ఇప్పటికే జల్‌పల్లి కమాన్ రోడ్డులోని అటవీ భూమిలో ఆ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. నాలుగేళ్ల క్రితం నాటిన వేలాది మొక్కలు ప్రస్తుతం భారీవనంగా మారాయి. స్థలాభావం ఏర్పడినట్లయితే అందుబాటులో ఉన్న స్థలంలోనే ఈ విధంగానే మొక్కలను నాటాలని అధికారులు భావిస్తున్నారు. ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లండి

మంత్రి సబితకు పంచాయతీ జూనియర్ ఔట్‌సోర్సింగ్ కార్యదర్శుల విజ్ఞప్తి



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులు

కందుకూరు: తమ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని పంచాయతీ జూనియర్, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని వినతిపత్రం అందజేశారు. తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ పంచాయతీ జూనియర్, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి రెండో రోజుకు చేరింది. అంతకుముందు ఎంపీపీ మంద జ్యోతిపాండు, జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, సర్పంచులు సాధ మల్లారెడ్డి, రాంచంద్రారెడ్డి, ఎస్.బాలకృష్ణ, డీఎల్‌పీఓ జి.అమృత, ఎంపీఓ విజయలక్ష్మి, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. టీపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు ఎండీ జావిద్, మండల అధ్యక్షుడు బి.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



సర్టిఫికెట్లను అందజేస్తున్న షుజావుద్దీన్

పహాడీషరీఫ్: విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని కొత్తపేటలోని సక్సెస్ స్టార్ స్కూల్ డైరెక్టర్ మహ్మద్ షుజావుద్దీన్ అన్నారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు విభాగాల్లో సత్తాచాటిన విద్యార్థులకు అవార్డులు, రివార్డ్‌లు అందజేశారు. గతేడాది పదో తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన టాపర్లు, 1–9 తరగతుల విద్యార్థుల్లో ప్రవర్తన, రైటింగ్, రీడింగ్, స్పీకింగ్, హాజరు శాతం తదితర అంశాలకు సంబంధించి వివరించారు. ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీకి అప్‌గ్రేడైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ అతియా ఫాతీమా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



జిన్నాయిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి విగ్రహం

తుక్కుగూడ: భక్తుల కోర్కెలు తీర్చి, వరాలు ఇచ్చే శ్రీ జిన్నాయి గుట్ట లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మే 5వ తేదీ వరకు ఈ ఉత్సవాలకు సంబంధించి ఆలయ పాలక మండలి అన్ని ఏర్పాట్లు చేస్తోంది. నిత్యం భక్తులతో కిటకిటలాడే ఈ ఆలయంలో పౌర్ణమి, అమావాస్య రోజున స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. కరోనా నేపథ్యంలో రెండేళ్ల నుంచి వాయిదా పడిన బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు ఆలయ పాలక మండలి సభ్యులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించింది. బ్రహ్మోత్సవాలకు రావాలని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి ఆహ్వానపత్రం అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ గోనమాని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాప్రతినిధులను అడ్డుకుంటాం

- వీఓఏల హెచ్చరిక..
- 13వ రోజుకు చేరిన సమ్మె



కందుకూరు: మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న వీఓఏలు



మహేశ్వరం: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఓఏలు

కందుకూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కందుకూరులో వీఓఏలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బాల్‌రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని, ప్రజాప్రతినిధుల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. వీఓఏల సంఘం నాయకులు బాలమణి, పి.రజిత, పద్మ, రమ్య, గీత, రజని, రాధ, శారద పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

మహేశ్వరం: సమస్యల పరిష్కారం కోరుతూ వీఓఏలు చేపట్టిన సమ్మె మండల కేంద్రంలో శనివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా వీఓఏలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి.కవిత, మండల కన్వీనర్ ఏర్పుల శేఖర్, వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు జి.లక్ష్మీ, వీఓఏలు శివలీల, విజయ, లావణ్య, సునీత, రాజ్‌కుమార్, భాగ్యలక్ష్మీ, అనిత, సిద్ధమ్మ, స్వప్న, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..

మీర్‌పేట: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ బాలాపూర్ మండల అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో శనివారం మండల తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ.. ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వీఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని, ఆన్‌లైన్ పనులు చేయించొద్దని, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జె.పెంటయ్య, ఎక్కయ్య, ఎస్.వెంకయ్య, ఉపాధ్యక్షులు డి.నర్సింహ, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.

సీపీఐ బస్సుయాత్ర ప్రారంభం



బస్సుయాత్రలో పాల్గొన్న సీపీఐ నేతలు

ఇబ్రహీంపట్నం: ఇంటింటికి సీపీఐ బస్సుయాత్ర ఇబ్రహీంపట్నంలో శనివారం ఆ పార్టీ డివిజన్ సమితి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర సమితి నాయకులు కావలి నర్సింహ మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీని గద్దె దించాలన్నారు. ప్రధాని మోడీ పాలనలో ప్రజా సంక్షేమం గాడితప్పిందన్నారు. రాష్ట్ర విభజన హామీలను పక్కకు పెట్టిందన్నారు. నిత్యావసర ధరలు పెరిగాయన్నారు. పెట్రో, డీజిల్, వంటగ్యాస్ ధరలు మండిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు నీలమ్మ, చంద్రకళ, సీపీఐ నాయకులు లక్ష్మయ్య, శ్రీశైలం, నర్సింహ, విజయ్‌కుమార్, యాదగిరి, కిషన్, సూర్యం, మాధవి, ప్రచండ పాల్గొన్నారు.

మోడీ సర్కార్‌ను గద్దె దింపాలి..

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కావలి నర్సింహ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్, ఎల్మినేడు, కొంగర కలాన్, ఆదిబట్ల , బొంగ్లూర్ ప్రాంతాల్లో పర్యటించారు. మతోన్మాద సర్కార్‌ను గద్దెదించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య నాయకులు నీలమ్మ, శ్రీశైలం, చంద్రకళ, బండ నర్సింహ, విజయ్‌కుమార్, లక్ష్మయ్య, కిషన్, సూర్యం, కృష్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్, వెంకటాపూర్, రాంపూర్ గ్రామాలకు చెందిన నిరుపేదలైన బాలమణి, వెంకటయ్య, మహేందర్‌ల నూతన ఇంటి నిర్మాణాలకు శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్.. ట్రస్టు సభ్యులచే ఇసుక, స్టీల్, ఇటుక, సిమెంట్ తదితర మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జోగు రమేష్, సునీత, దర్శన్‌రెడ్డి, సర్పంచ్ రమేష్‌యాదవ్, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, జానయ్య, నర్సింహ, విజయ్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికురాలికి..

కడ్తాల్: కడ్తాల్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న మాసనోళ్ల మణెమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. బాధితురాలిని శనివారం గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం మణెమ్మకు, రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లయ్య, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కులసంఘాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న అనంతరెడ్డి

ఆమనగల్లు: కల్లుగీత కార్మికుల, గొర్రెల కాపరుల భవనాల నిర్మాణానికి రూ.20 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఆమనగల్లు మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు నిరంజన్‌గౌడ్, కృష్ణయాదవ్‌కు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందజేశారు. మంగళపల్లి గేటు దగ్గర విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, మంగళపల్లి నుంచి చెన్నారం గ్రామానికి రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఆమనగల్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళపల్లి నుంచి చెన్నారం రోడ్డులో బ్రిడ్జి లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వాగు ప్రవహించి రాకపోకలు నిలిచిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. చెన్నారం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి నిధుల మంజూరుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కులసంఘాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎల్ఎన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాధమ్మ, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు వెంకటయ్య, సాయికుమార్, మురళి, శ్రీశైలంయాదవ్, తానయ్య, యాదయ్య, శివ, బాలస్వామి, వినోద్ పాల్గొన్నారు.

బస్తీ బాధలు పట్టవాయే!

- వీకర్‌సెక్షన్ కాలనీలో సమస్యల లొల్లి
- లోప్రెషర్‌తో తాగునీటి సరఫరా
- రోడ్లపై మురుగు పరుగు
- పట్టించుకోని అధికారులు



వీకర్ సెక్షన్ కాలనీ కమ్యూనిటీహాల్

మన్సూరాబాద్: మురికివాడల్లో నివసించే పేదలకు వసతులు కల్పించాలంటే పాలకులకు, అధికారులకు చిన్నచూపు. మన్సూరాబాద్ డివిజన్ వీకర్‌సెక్షన్ కాలనీలో నివసించే ప్రజలు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ మురుగు పొంగిపొర్లుతోందని, తాగునీరు లో ప్రెషర్‌తో సరఫరా అవుతోందని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల్లో స్పందన ఉండటం లేదని బస్తీవాసులు వాపోతున్నారు.

- 1986లో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన 150పైగా పేద కుటుంబాలకు అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం స్థలాలను కేటాయించి, ఇళ్ల నిర్మాణం చేపట్టింది.
- ప్రభుత్వం గుర్తించిన మురికివాడగా వీకర్‌సెక్షన్ కాలనీ అధికారిక రికార్డుల్లో ఉంది. నాటి నుంచి నేటి వరకు వసతులు కల్పించడంలో పాలకులు, అధికారులు చిన్నచూపు చూస్తున్నారు.
- నాటి జనాభాకు అనుగుణంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను నేటి జనాభా మేరకు అభివృద్ధి చేయకపోవడంతో బస్తీలో డ్రైనేజీలు పొంగి మురుగు నీరు రోడ్లపై పారుతోంది.
- మంచినీరు నిత్యం లోప్రెషర్‌తో సరఫరా అవుతోందని, తరచూ తాగునీటిలో మురుగునీరు కలిసి కలుషిత నీరు సరఫరా అవుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.
- బస్తీ అవసరాల కోసం వదలిన స్థలాలు అన్యాక్రాంతం కావటంతో బస్తీవాసులు సేద తీరేందుకు పార్కు, పిల్లలు ఆడుకునేందుకు ఆటస్థలం లేకుండాపోయింది.
- నాడు నల్లా నీరు ఉచితమని చెప్పి పాలకులు.. నేడు పాత బకాయిలతో సహా బిల్లులు వేసి చెల్లించాలని నోటీసులు, మెసేజ్‌లు పంపుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. .



వీకర్ సెక్షన్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ప్లాంట్

నిరుపయోగంగా వాటర్ ప్లాంట్

బస్తీవాసుల తాగునీటి అవసరాల దృష్ట్యా సుమారు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉంది. వాటర్ ప్లాంట్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పవర్‌బోరు పనిచేయటం లేదు. వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని బస్తీవాసులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



బస్తీలో తాగునీటి సమస్య ఉంది. దీనిని పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలి. బస్తీ అవసరాల దృష్ట్యా వదిలిన పార్కు, ఆటస్థలాలు నేడు అన్యాక్రాంతమయ్యాయి. బస్తీకి ఆనుకొని ఉన్న కాస్మోపాలిటన్ కాలనీ పార్కులోకి మా బస్తీవాసులను అనుమతించే విధంగా గోడకుగేటును ఏర్పాటు చేయాలి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలి.

– కాసాని అశోక్‌యాదవ్, వీకర్ సెక్షన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

లోప్రెషర్‌తో ఇబ్బందులు



బస్తీలో లోప్రెషర్‌తో మంచినీటి సరఫరా అవుతోంది. మురుగు రోడ్లపై పారుతోంది. ఈ సమస్యలపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు. ప్రతి ఇంటికీ 20వేల లీటర్ల తాగునీరు ఉచితంగా అందజేస్తామని చెప్పిన అధికారులు .. నేడు బిల్లులు చెల్లించాలని నోటీసులు ఇస్తున్నారు. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి.

– పి. ప్రభావతి, వీకర్‌సెక్షన్ కాలనీవాసి

ఇద్దరు గొలుసు దొంగల అరెస్టు

- 3 తులాల పుస్తెలతాడు, బైక్, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఇద్దరూ పాతనేరస్తులు

హస్తినాపురం: గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బాలాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ బాలాజీనగర్ కాలనీకి చెందిన పులిమామిడి కురుమూర్తి (24), బాలాపూర్ మండలం మల్లాపూర్ ఇంద్రానగర్ కాలనీకి చెందిన నెనావత్ గణేశ్ (24) ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడిన వీరు నేరాల బాట పట్టారు. ఇదిలా ఉండగా, ఈనెల 26న వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని జక్కిడి రాంరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న పి.రాజేశ్వరి(29) రాత్రి 9 గంటల సమయంలో ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల తాడును తెంచుకుని పారిపోయారు. అదేరోజు రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎల్‌బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, వనస్థలిపురం పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తుండగా శుక్రవారం రాత్రి పాతనేరస్తులైన గణేశ్, కురుమూర్తి అనుమానంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరాన్ని అంగీకరించారు. గతంలో వనపర్తిలో ఒక హత్యకేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్నారని , గణేశ్ గతంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో జరిగిన మొబైల్ చోరీ కేసులో నిందితుడని పోలీసులు తెలిపారు. శనివారం ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్దనుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు, బజాజ్ పల్సర్‌బైక్, రెండు సెల్‌ఫోన్‌లు, స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులపై దృష్టిసారించండి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. రామాలయం, కృష్ణతులసినగర్‌లలో శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. రోడ్డు తవ్వి ఐదు నెలలు దాటినా నిర్మించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కృష్ణతులసినగర్ వాసులు అధికారులకు తెలియజేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయని, పైప్‌లైన్ కోసం తవ్విన రోడ్డును పట్టించుకోవడం లేదని అధికారుల తీరుపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాలయం నుంచి ఆరోరా కాలేజీ వరకు సీసీరోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలని కోరారు. నోడల్ ఆఫీసర్ బన్సీలాల్, జలమండలి ఏఈ చంద్రునాయక్, మహిళా ఎస్సై శృతిరెడ్డి, ఎంటామాలజీ అధికారి గుండప్ప, శానిటేషన్ జవాన్ రమేష్, స్ట్రీట్‌లైట్స్ డీఈ రాజు, కాలనీవాసులు సురేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.